

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 14 అక్టోబర్ 2025

పేజీలు 12


## అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ




- అవినీతి నీడలో అధికారులు
- అక్రమ నిర్మాణాల్లో అధికారుల వాటాలు ఎంత
- ఓజిలిలో సర్వత్రా విమర్శలు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్అండ్‌బి రోడ్డు వద్ద నిర్మాణాలు
- అధికారులకు సవాలుగా అక్రమ నిర్మాణాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోని అధికారులు

5లో..

**ఓజిలి, మేజర్‌న్యూస్** అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు, కుమ్మక్కై అందినకాడికి దండుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ రోడ్డుని ఆనుకుని రోడ్డుకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో యంత్రాంగం విఫలమవుతున్నది. కొందరి అధికారుల అండతో అక్రమార్కులు రెచ్చిపోతుండటంతో పుట్టగొడుగుల్లా నిర్మాణాలు నిర్మించి దుకాణాలు ఏర్పాటు చేస్తూ వెలుస్తున్నాయి.

ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని రోడ్డుకు ఇరువైపులా కొంత కాలంగా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఓజిలి ఆర్టీసీ బస్టాండ్ మెయిన్‌రోడ్డుని ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలుఅక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతుంది. విచ్చల విడిగా నిర్మిస్తున్న ఈ నిర్మాణాలను అదుపు చేయడంలో ఆర్ అండ్ బి అధికారులు, తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. రోడ్లను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు మొద్దు నిద్ర వీడకపోవడంతో ఎడా పెడ చట్ట విరుద్ధంగా నిర్మిస్తూ అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు.



8లో

## ప్రజలకు న్యాయం చేయడమే మా లక్ష్యం..

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి



## పిజిఆర్ఎస్‌కు 364 ఫిర్యాదులు

వివరాలు 4లో

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## పారిశుద్ధ్య కార్మికుల వేడుకోలు

## ప్రాంతీయ వైద్యశాలలో జీతాలు ఇవ్వండి మహాప్రభో..

**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రాంతీయ వైద్యశాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు అందక పోవంతో జిల్లా కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన కార్మికులు ఫస్ట్ ఆబ్జెక్ట్ (ప్రై) లి ఏజెన్సీ పది నెలలుగా జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీంతోపాటు తమకు ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌక్యం కల్పించడం లేదని వాపోయారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు.






- నిబంధనలకు తూట్లు..
- పోలీసు శాఖ కళ్ళు కప్పి నిత్యం కొన్ని లాడ్జిలలో వ్యభిచారాలు!
- శృతి మించుతున్న లాడ్జి నిర్వాహకులు
- కాణిపాక ప్రతిష్టను దిగజారిస్తున్న వ్యభిచార గృహ నిర్వాహకులు
- నేటి దినపత్రిక సూర్య ద్వారా వెలుగులోకి

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా కాణిపాకం

# ప్రైవేట్ లాడ్జిలు

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచి కాణిపాకంలో స్వయంభు వినాయక స్వామి వారు వెలసిన ఆలయ ప్రాంతంలో కొంత మంది లాడ్జ్ నిర్వాహకుల కారణంగా పేరు ప్రతిష్టలు మంటలో కలిసే విధంగా తయారవుతుంది. దేశ విదేశాల నుండి కాణిపాకం వినాయక స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య రోజుకి పెరుగుతుంటే ఇక్కడ కొంతమంది లాడ్జి నిర్వాహకులు తమ హొటల్ లో లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ కొంతమంది ఇతర రాష్ట్ర మహిళలచే వ్యభిచారం వ్యాపారాన్ని చేయిస్తున్నారు. అంతేకాకుండా వారు నిర్వహిస్తున్న వసతి గృహాల్లో వ్యభిచారం ముఠాలను రంగంలోకి దింపి భక్తిశ్రద్ధలతో స్వామివారి పూజించేందుకు వచ్చే వారిని కూడా మార్చి తమ వ్యభిచార కూపంలోకి లాగి వారి నుండి ఎంత దోచుకోవాలో అంత దోచుకుంటున్నారు. కాణిపాక ఆలయం వెలసిన కాణిపాక గ్రామంలో సుమారు 50 కి పైగా ప్రైవేట్ లాడ్జిలు నడుస్తున్నాయి..

మిగతా 5లో..

# కల్తీ మద్యంపై వైఎస్ఆర్సీపీ నిరసన




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం ఎంపీడీవో కాంప్లెక్స్ ఉన్న బస్టాండ్ నుంచి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం వైయస్సార్ పార్టీ నాయకులు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని మండిపడ్డారు! ప్రజల ప్రాణాలను పనంగా పెట్టి కూటమి ప్రభుత్వంలో నాయకులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. అందులో భాగంగానే వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం స్పందించి స్వచ్ఛందంగా సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఎక్సైజ్ శాఖ కూడా మొద్దు నిద్ర విడాలని సూచించారు.పల్లెలు పట్టణాలు తేడా లేకుండా గుడి బడి సంబంధం లేకుండా వీధి వీధికి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి నకిలీ మద్యాన్ని ప్రజలకు అమ్ముతూ వారి ప్రాణాలను బలిగొంటున్నారని మండిపడ్డారు.రాష్ట్రం లో నకిలీ మద్యం తాగి చనిపోయిన సంఘటనపై ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. నకిలీ మద్యాన్ని టిడిపి నాయకులు ఒక పరిశ్రమ లాగా వాడుకుంటూ నకిలీ మద్యం తయారు చేసి రాష్ట్రమంతా విస్తరించారని ఆరోపించారు అందుకు ఉదాహరణగా చిత్తూరు జిల్లా ములకలచెరువు విజయవాడ దగ్గర ఇబ్రహీంపట్నం నందు దొరికిన నకిలీ మద్యం డంపులే నకిలీ మద్యానికి ప్రత్యక్ష ఉదాహరణని తెలిపారు. కావున కూటమి ప్రభుత్వంలోని ముఖ్యులు పవన్ కళ్యాణ్ నారా లోకేష్ నకిలీ మద్యం పై స్పందించకపోవడం దారుణం అన్నారు.మా జగనన్న ముఖ్యమంత్రి ఉన్న సమయంలో నకిలీ మద్యం పై ఉక్కు పాదం మోపి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. అనంతరం ఎక్సైజ్ శిరీష దేవికి వినతి పత్రాన్ని ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కన్వీనర్ శేఖర్ రాజు, సర్పంచి ధనంజయ వర్మ, శివ ప్రకాష్ మొదలియార్, పట్నం ప్రభాకర్ రెడ్డి, దివ్య గాంధీ, మోహన్ కుమారి, హమీద్, సుబ్రహ్మణ్యం, చందు రాజు, మురుగయ్య, శేషాద్రి, మునికృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి తౌకిర్ ఖాన్, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కురుబ,కురుమ,కురవ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం..

**జబ్బాల శ్రీనివాసులు**




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ కురుబ,కురుమ,కురవ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సంఘం ఎలక్షన్ కమిటీ కన్వీనర్ జబ్బాల శ్రీనివాసులు తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 12వ తేదీన విజయవాడ సమీపంలోని తాడేపల్లి సిఎస్ఆర్ కళ్యాణమండపం నందు సంఘం యొక్క సర్వసభ్య సమావేశం జరిగింద న్నారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా ఉత్తర భారతదేశంలోని ఆరు రాష్ట్రాలు, దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన 1500 మంది నాయకులు పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. త్వరలో గ్రామ,మండల పట్టణ,జిల్లా, రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిటీ చైర్మన్గా తట్టే అర్జున్ రావు,కన్వీనర్ గా జబ్బాల శ్రీనివాసులు, కో-కన్వీనర్ గా లింగమూర్తి రవిశంకర్ రెడ్డి,గురువ రామకృష్ణ, దున్నే అశోక్, దున్నే దుర్గారావు,బుడ్డా వీరయ్యలను ఎన్నుకోవడం జరిగింది అన్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం రెడ్డి కుమార్ మాట్లాడుతూ..గత వైసిపి పాలనలో ముఖ్యమంత్రి గా ఉన్న జగన్మోహన్ రెడ్డి భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి జీవో విడుదల చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఖాదీ కాలనీకి భక్త కనకదాసు మార్గ్ గా నామకరణం చేయడం జరిగిందన్నారు.అయితే ఈ నెల 5వ తేదీ బస్టాండ్ సమీపంలో భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంలో ఆ కార్యక్రమానికి రాజకీయ రంగు పులమడం బాధాకరమన్నారు. భక్త కనకదాసు కార్యక్రమం చేయాల్సివస్తే ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా, రాజకీయాల కతీతంగా ఒక తాటిపైకి వచ్చి చేస్తే బాగుంటుందని సూచించారు.

## నూతన పరిశోధలతో వర్సిటీ ఉన్నతకి కృషి చేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో నూతన పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వర్సిటీని మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఏపీ స్టూడెంట్స్ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ కోరారు. ఈ మేరకు సోమవారం నూతన వీసీ నర్సింగరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపి వర్సిటీలోని సమస్యలను వివరించారు. యూనివర్సిటీని విద్య పరిశోధన రంగాన్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విసిని సన్మానించిన వారిలో మాదిగ జన సైన్యం అధ్యక్షులు సుధాకర్ మాదిగ, జెఏసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, రాయలసీమ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి కుమార్, భారతీయ దళిత సేన స్టేట్ సెక్రటరి యుగంధర్, జిల్లా అధ్యక్షుడు జెడీ ప్రసాద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, గిరిజన జన సమాఖ్ ప్రెసిడెంట్ మహేంద్ర నాయక్, సురేష్ యాదవ్, వెంకటేష్, పవన్, ప్రభు ఉన్నారు.

## చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ వినతి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం ఎస్ఆర్ పురం మండలాలకు చెందిన చెరిక రైతులు చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులను ఆదుకోవాలని అన్నారు, పక్కన ఉన్నటు వంటి తమిళనాడు రాష్ట్రము రైతులకు చెరుకు మద్దతు ధర టన్నుకు 4000 ఇస్తున్నారు కాబట్టి అదే ధర ఇవ్వవలసినదిగా కోరడమైనది. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు .ఈ కార్యక్రమంలో రైతులు రాష్ట్ర కాలుష్య నివారణ సభ్యులు నాగేశ్వరరాజు, మండల అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, సోమశేఖర్ నాయుడు, రాజేంద్ర నాయుడు, గోవిందస్వామి, చిరంజీవి రెడ్డి, హరిబాబు రైతులు పాల్గొన్నారు.



## కల్తీ మద్యం పాపం గత ప్రభుత్వానిదే..




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చంగల్రాయ యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కల్తీ మద్యాన్ని గత వైకాపా ప్రభుత్వంలో విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అపకీర్తి వైకాపా పార్టీకి దక్కుతుందన్నారు. వైకాపా పాపాల పుట్ట అలాంటి నేతలు ప్రస్తుతం కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మద్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శిం చారు. ప్రస్తుతం కూటమి ప్రభు ఏర్పడిన తర్వాత నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నారన్నారు. గతంలో నాణ్యతలేని మందు సరఫరా చేయడం ద్వారా అనేక మంది కుటుంబాలు రోడ్డున పడ్డారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు నాయకులు జనార్ధన్ రాజు, ఎమ్మెల్యే అన్న రాజా, రవి యాదవ్, సందాని, సోమశేఖర్, మురళి, బాలాజీ, లక్ష్మణ్ రాజు, యాకూబ్, నియాజ్ ఫయాజ్, ఇర్ఫాన్, రహిమాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువుల వినియోగానికి ప్రాధాన్యతనివ్వండి

**- నగర మేయర్ ఎస్ అముద**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ నేపథ్యంలో స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంచాలని మేయర్ ఎస్ అముద పిలుపునిచ్చారు. చిత్తూరు నగరపాలక సంస్థ, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు ఆధ్వర్యం లో "జీఎస్టీ 2.0 సంస్కరణలు మరియు భవిష్యత్తు ఆర్థిక ధోరణలు" అనే అంశంపై మహిళ లకు సోమవారం నగరపాలక కార్యాల యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులను తగ్గించి ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు చేశాయన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0లో గతంలో ఉన్న నాలుగు స్లాబులను ప్రభుత్వం రెండుకు తగ్గించిందన్నారు. దీనిద్వారా చాలా వస్తువుల రేట్లు తగ్గాయని, వీటిపై ప్రజల అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపారస్తులు నూతన జీఎస్టీ రేట్ల ప్రకారం వ్యాపారం చేయాలన్నారు. ఈ సందర్భంగా నగరపాలక కార్యాలయంలో స్వదేశీ ప్రాజెక్టు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, నోడల్ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్, ఇండస్ట్రియల్ జీఎం సూరిబాబు, హరీష్, ఎకనమిస్టులు రాజేష్, వివేక్, నగర పాలక అధికారులు, మహిళలు పాల్గొన్నారు.





## గాలికుంటు నివారణకు టీకాలు తప్పనిసరి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిని అసిస్టెంట్ డైరెక్టర్ వాసు అన్నారా పశు వైద్యాధికారి కృష్ణా ఆదేశాల మేరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా గాలికుంటు వ్యాధి సోకిన పశువులు ఉచితంగా ఇంటి వద్దనే చికిత్స అందించినట్లు తెలిపారు ఇందులో భాగంగా కార్వేటినగరం మండలం ఎర్రమరాజుపల్లి పంచాయతీలో పశువులకు ఉచితంగా 120 టీకాలు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందిలు శరణ్య, రాజా ,మురళి పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** రాస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బాలాజీ చౌదరి పుట్టినరోజు వేడుకలు సోమవారం మంగళంలోని రాస్ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వారికి పంచి పెట్టారు. అనంతరం వృద్ధులందరికీ పండ్లు, స్వీట్లు పంచిపెట్టి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వృద్ధులు మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

## ఎంసి డైరెక్టర్‌కి వెలుగు సిబ్బంది శుభాకాంక్షలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** వెలుగు పథకంలో స్వయం సహాయక సంఘం సభ్యురాలుగా ప్రజా జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ గూడూరు ఎఎంసి డైరెక్టర్‌గా ఎంపికైన నెల్లటూరు సుప్రజకు వెలుగు అధి కారులు సిబ్బంది సత్కరించారు. సోమవారం ఉదయం కలవకొండ గ్రామంలోని ఆమె నివాసంలో వెలుగు ఎపిఎం రత్నయ్య ఆధ్వర్యంలో సిసిలు సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చిల్లకూరు మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు నెలటూరు సుప్రజని మండల వెలుగు ఏపీఎం రత్నయ్య అభినందించారు. మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ ఎంఎల్ఏ సునీల్‌కుమార్ పేదవారిని అందులోను పొదుపు సంఘాలలో పనిచేసిన మహిళలకు గుర్తింపు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు ఎప్పుడూ సునీల్ కుమార్‌కి అండగా ఉంటారని తెలిపారు. తనను ఎంపిక చేసిన సందర్భంగా ప్రత్యేకంగా దేశం నాయకులు నానాజీకి, పార్టీ అధ్యక్షులు రాజశేఖర రెడ్డి ధన్యవాదములు తెలియచేసారు. ఎపిఎం వెంట సీసీ వెంకటసుబ్బయ్య, ముత్యాలపాడు క్లస్టర్ పరిధిలోని విఓ ఎలు మౌనిక, అమరావతి, కోటేశ్వరి, ఇంద్రజ, ప్రభావతి, విజయలు కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం



**గూడూరు, మేజర్‌న్యూస్:** అబైడింగ్ హెూప్ ట్రస్ట్ (AHT) ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో అబైడింగ్ హెూప్ ట్రస్ట్ డైరెక్టర్ డా. ఎం. టైటస్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తుల చికిత్సలో పోషకాహారం ఎంతో కీలకమైన అంశమన్నారు. సమతుల ఆహారం రోగ నిరోధక శక్తిని పెంచి, శరీరానికి మందుల ప్రభావాన్ని మెరుగుపరుస్తుందని పపేర్కొన్నారు. క్షయవ్యాధి నుంచి కోలుకునే ప్రక్రియలో సరైన పోషణ చాలా అవసరమని, ఈ కార్యక్రమం రోగుల ఆరోగ్య పునరుద్ధరణను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని నారాయణ మెడికల్ కాలేజ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ఖన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. రేష్మా, డా. లక్ష్మీనారాయణ జర్నలిస్ట్ జయప్రకాశ్, క్రాంతి కుమార్, అనిల్, సురేంద్ర రెడ్డి, ప్రియాంక, శకుంతల, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కండలేరు డ్యామ్ వద్ద నుంచి నీటి సరఫరా పైపులైన్లో సమస్య కారణంగా పట్టణంకు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చెన్నూరు రిలయెన్స్ పెట్రోల్ బంకు సమీపంలో మరమ్మతుల కారణంగా నీటి సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు. మంగళవారం మరమ్మతుల అనంతర సరఫరా పునరుద్దరిస్తామని తెలిపారు. కొంత మేర సరఫరా అవుతుందని పొదుపుగా వాడాలని కోరారు.

## విద్యుదాఘాతం యువకుడి మృతి



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏరూరు వద్ద విద్యుత్ షాక్‌తో దాసరి వెంకటయ్య (33) మృతి చెందారు. అల్లిపురం గ్రామంకు చెందిన వెంకటయ్య రొయ్యలగుంట్ల వద్ద పనిచేస్తుండగా తన చేతిలోని కర్రను చూసుకోకుండా పైకి ఎత్తడం వలన కరెంటు వైర్లకు తగిలి మృతి చెందారు. సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు.

## కోడి పందేలపై పోలీసుల దాడి

**వాకాడు, మేజర్‌న్యూస్ :** వాకాడు మండలం కొండాపురం పంచాయతీ పరిధిలోని వడ్డిపాలెం గ్రామం శివారులో ఆదివారం కోడి పందాల మీద దాడులు జరిపి నలుగురు వ్యక్తులను వాకాడు ఎస్సై నాగబాబు బృందం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు విలేకరులతో మాట్లాడుతూ సమాచారం మేరకు కోడి పందేలు ఆడుతున్న నాలుగు వ్యక్తులను అదుపులోకి తీసుకోగ, మూడు కోళ్లు, 1250 రూపాయలు ఆగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎస్సై నాగబాబుతో పాటు కానిస్టేబుల్ రమణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొత్తగా బాధ్యతలు చేపట్టిన 25 మంది ఉపాధ్యాయులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని 25 మంది కొత్త గా ఉపాధ్యాయులు విధుల్లోకి చేరినట్లు ఎంఈఓ ఆనంద్ బాబు తెలిపారు. సోమవారం ఎంఈఓ కార్యాలయంలోని ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుండి వాకాడు మండలానికి 25 మంది ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారు, హై స్కూల్‌కు 14 మంది ఉపాధ్యాయులు, ఐదుగురు పీడీలు, ఎస్‌జిటి నలుగురు, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలు ఇద్దరూ వీధిలోకి జాయిన్ అయినట్లు ఎంఈఓ ఆనంద్ తెలిపారు. మండలంలోని హైస్కూల్లో నందు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు భర్తీ కొరత తీరింది అన్నారు, ప్రైమరీ పాఠశాలలు, ఎస్ జి టి లు కొరత తీరాల్సి ఉందని అన్నారు. త్వరలో జరగబోయే డీఎస్సీలో కొత్తగా ఉపాధ్యాయులు వస్తారన్నారు.

## నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా పిర్యాదులను వెంటనే పరిష్కరించండి

### - కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంపై సోమవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ ఏ విభాగంలో పరిష్కారం కానివి ఎన్ని ఉన్నాయి, అవి ఎందుకు పరిష్కారం కాలేదు తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతోనే మన వద్దకు వస్తారని తెలిపారు. అధికారులు కూడా ఆయా విభాగాల సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి ఎందుకు పరిష్కారం కావడం లేదు అనే విషయాలను తెలుసుకొని నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానటువంటి వాటిని ఏమైనా ఉంటే వారికి ఎందుకు పరిష్కారం కావడం లేదనే విషయాలను కూడా తెలియజేయాలన్నారు. ఏది ఏమైనా ఆయా విభాగాల అధికారులు మీ వద్దకు వచ్చినటువంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజల వద్ద నుంచి మన్ననలను పొందాలని సూచించారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని మరోసారి అటువంటి ఫిర్యాదులు అందితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. సి. పి. ఖాన్, ఏసీపీ లు, డి.ఈ. లు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ తిరుమలేష్ వ్యవహార శైలిపై రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు

### - అటెండర్ తిరుమలేశుపై చర్యలు తీసుకోవాలి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం అటెండర్ తిరుమలేశుకు దస్తావేజు లేఖర్లు,స్టాంప్ వెండర్లు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు తెలిపిన వివరాలు మేరకు అటెండర్ తిరుమలేశు కార్యాలయానికి వచ్చే కక్షిదారుల ముందు గట్టిగా అరుస్తూ దస్తావేజు లేఖర్లను "బ్రోకర్లు, "దళార్లు"అని తిట్టడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు వాగ్దానం చేసుకోవడంతో సుమారు రెండు గంటలపాటు కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు జరగకపోవడంతో కార్యాలయంకు వచ్చేసిన కక్షిదారులు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ విధులను నిర్వర్తించడంలో ఆయన అనవసరమైన ఆటంకాలు కలిగిస్తున్నారని, దస్తావేజులు రాయడంలో ఇబ్బందులు సృష్టిస్తున్నారని అటెండర్ తిరుమలేశు పై సబ్ రిజిస్టర్ ఆనంద్ రెడ్డికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## 25 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

### - లోగో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 25వ తేదీ నుంచి ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతి వేదికగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మహాసభలు లోగోను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటే శ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి కే. నాగేంద్ర కుమార్, ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రాంతీయ అధికారి రాజశేఖర్ రెడ్డి, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, బీసీ వెల్ఫేర్ ఉప సంచాలకులు భరత్ కలిసి ఆవిష్కరణ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మా ట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా విరజల్లుతున్న తిరుపతి నగరంలో 38 ఏళ్ల తర్వాత ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12,13,14 తేదీలలో జరుగుతున్నాయి అని తెలిపారు. ప్రజలందరికీ విద్యా, వైద్యం, ఉపాధి అవకాశలు దక్కాలని, స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు సాధన కోసం ఎస్ఎఫ్ఐ పని చేస్తుంది అని తెలి పారు. విద్యార్థులలో పెరుగుతున్న డ్రగ్స్, ర్యాగింగ్, దూరలావాటు లకు వ్యతిరేకంగా అవగాహనా చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు అక్బర్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, నగర కార్యదర్శి తేజ, జిల్లా నాయకులు శ్రీనివాస్, చరణ్ పాల్గొన్నారు.

## స్పైక్ వాలిబాల్ క్లబ్ టోర్నమెంట్ ప్రారంభం

**రేణిగుంట, మేజర్ న్యూస్:** నింద్ర మండల కేంద్రంలో స్పైక్ వాలిబాల్ క్లబ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు. ఈ కార్యక్రమంలో ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల ఆభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లికార్జున్, టోర్నీ నిర్వాహకులు ఎస్.ప్రసాద్ చౌదరి, రాజ్ కుమార్, లోకేష్, దామోదర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పడి యువకుడి మృతి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన చిత్తూరు రూరల్ మండలం అనంతపురం గ్రామ పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది, ఆదివారం రాత్రి కురిసిన అతి భారీ వర్షాలలో భాగంగా పడిన పిడుగుపాటుకు నిరుపేద రైతు కుటుంబానికి చెందిన చిట్టిబాబు నాయుడు కుమారుడు లతీష్ కుమార్ మృతి చెందారు. తండ్రి కిడ్నీ డయాలసిస్ పేషంట్ కావడంతో ఇంటర్ చదువుతున్న లతీష్ విద్యతో పాటు వ్యవసాయ పనులను సైతం చేస్తూ కుటుంబానికి అండగా ఉండేవాడు. చేతికి అంది వచ్చిన కుమారుడు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సోమవారం చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి చెన్నకేశవులు నాయుడు, చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ లతీష్ కుమార్ పార్ధవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్, చిత్తూరు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శశికర్ బాబు, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గిరి, చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రఘు శ్యామ్. యోగమూర్తి నాయుడు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి విద్యను అందించాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులకు విలువలతో కూడిన మంచి విద్యను అందించాలని మాజీ ఎంపీపీ గోనుగూరు చౌడప్ప పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకోవాలని ఉద్యేశంతో మెగా డీఎస్సీ 2025 లో నూతనంగా ఎంపికైన 3 ముగ్గురు ఉపాధ్యాయులు గోనుగురు గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారిని మాజీ ఎంపీపీ చౌడప్ప, స్కూల్ కమిటి వారు స్కూల్ నందు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చౌడప్ప, స్కూల్ హెచ్ ఎం,వెంకటారామప్ప, కామరాజు పాల్గొన్నారు.

# కోటా వినుత చంద్రబాబు సెల్ఫీ వీడియో వైరల్

## పవన్ కళ్యాణ్‌తో కలిసి శ్రీకాళహస్తికి వస్తా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్చార్జి వినుత కోట సోమవారం వీడియో విడుదల చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలారా మనసునిండా పుట్టెడు బాధతో ఈ వీడియో విడుదల చేస్తున్నానని ఆవేదనతో తెలిపారు. తన డ్రైవర్ రాయుడిని తను హత్య చేయలేదని, ఈ కేసులో జైలుకి వెళ్లి వచ్చానని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తనకు బాధ లేదు గాని తాను చంపడం జరిగిందని ప్రచారం చేస్తున్నందుకు ఎక్కువగా బాధ అనుభవిస్తున్నాను. మేము ఇతర దేశాలలో లక్షలు జీతాలు వదులుకొని శ్రీకాళహస్తి రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడా నికి మాత్రమేనని స్పష్టం చేశారు. హత్యలు చేయడానికి తాను రాజకీయాలలోకి రాలేదని, అలాంటి మనస్తత్వం నాది కాదని అన్నారు. ఈ కేసులో తనకు ప్రమేయం లేదని కోర్టు ద్వారా రుజువు చేసుకొని బయటకు వస్తానని చెప్పుకొచ్చారు. హత్య కేసులో క్లీన్‌చిట్‌తో బయటకు వస్తానని వినుత చెప్పారు. డ్రైవర్ రాయుడు హత్య కేసు కోర్టులో ఉన్నందున ఇంతకు మించి తాను మాట్లాడ కూడదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మేము ప్రస్తుతం చెన్నైలో ఉన్నానని. తనపై జరిగిన కుట్రకు సంబంధించి పూర్తి ఆధారాలతో వీడియోని త్వరలో ప్రజలు ముందు కు తీసుకువస్తానని పేర్కొన్నారు. శ్రీకాళ హస్తి నియోజకవర్గంలో మాపై కుట్ర పన్నిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. తొందరలో శ్రీకాళ హస్తికి వచ్చి అన్ని విషయాలు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా వారికి తెలియజేస్తానని తెలిపారు.

# పీజీఆర్ఎస్‌కు 364 ఫిర్యాదులు : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 364 ఫిర్యాదులు అందాయని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 364 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ, కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



# సీఎండీ మార్పుతో విద్యుత్ పరికరాల గోడౌన్ దొంగలు సంబరాలు !

## యుసిల తయారీలో అధికారులు... మిన్నకున్న నిఘా వర్గాలు
## కొత్త సీఎండీ చర్యలు చేపట్టేనా!

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎపిఎస్‌పిడిసిఎల్ (ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ సరఫరా సంస్థ)లో ఇంటి దొంగల రక్షణలో ఉన్నతాధికారులు ఉన్నట్లు ఆరోపణలు తీవ్ర మౌతున్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని నెల్లటూరు విద్యుత్ పరికరాల గోడౌన్‌లో వస్తువుల ఛోరీ జరిగి నెలరోజులు గడుస్తున్నా తనిఖీ అధికారుల నివేదికలు తుంగలో తొక్కి సిఎండి మార్పుతో ఇంటి దొంగలు సంబరాల్లో మునిగిపోయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గోడౌన్‌కు సరఫరా అవుతున్న పరికరాల ఆడిట్ అంతా గందర గోళమేనన్న ఆరోపణలు వస్తున్నాయి. మారిన సిఎండి ఇవేవి చూడకుండా వారికి అండగా ఉండడం వల్లనే వీరి ఆగడాలు సాగినట్లు విమర్శలు వస్తున్నాయి. గత నెలలో గూడూరు ట్రాన్స్‌కో గోడౌన్‌కు సరఫరా చేసిన జిఐ(4ఎంఎం) వైర్ పెద్ద ఎత్తున అపహరణకు గురైనట్లు తేలినా సంబందిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించినట్లు విమర్శలు ఉన్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు విద్యుత్ పరికరాలు సరఫరా కోసం నెల్లటూరు వద్ద గోడౌన్ నిర్వహిస్తుంటారు. ఇక్కడకు పరిశ్రమల నుంచి సరఫరా అయిన తర్వాత డివిజన్ పరిధిలో అవసరాలు ఉన్నచోటకు ఇక్కడ నుంచి సంబందిత మండల ఎఇ నుంచి ప్రతిపాదనల మేరకు వస్తువులు పంపిణీ చేస్తుంటారు. నియంత్రికలు, జిఐ వైరు, ఇన్సులేటర్లు, కండక్టర్, కేబుల్ వైర్, కేసారాలు ఇలా ట్రాన్స్‌కోకు అవసరమైన అన్ని వస్తువులు దాదాపు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ట్రాన్స్‌కో సిబ్బంది ఈ



పరికరాలు అన్నింటినీ వినియోగదారుల వద్దనే ప్రవేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేయిస్తూ తమకు వస్తున్న పరికరాలను పక్కదారి పట్టించి జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. సెప్టంబర్ నెలలో చత్తీస్‌గడ్ రాష్ట్రం రాయ్‌పూర్ నుంచి దాదాపు 30 టన్నుల స్వస్థిక్ బ్రాండ్ జిఐ వైర్ గూడూరు (నెల్లటూరు) ట్రాన్స్‌కో గోడౌన్ పంపిణీ చేశారు. యధా విధిగా గోడౌన్ పర్యవేక్షణాధికారి (ఎఇ) తన చేతి వాటం ప్రదర్శించినట్లు తెల్సింది. దీనిపై ఫిర్యాదులు రావడంతో గత నెల 27న సిఎండి ట్రాన్స్‌కో సిజిఎం స్థాయి అధికారితోపాటు డిఇని తిరుపతి నుంచి తనిఖీలకు పంపించినట్లు తెల్సింది. తిరపతి నుంచి వచ్చిన అధికారులు దాదాపు 30 మంది కూలీలను పెట్టి గోడౌన్‌లో ఉన్న జిఐ వైరును లారీలో లోడ్ చేయించి ప్రైవేటు కాలేజి పక్కన ఉన్న వే బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి కాట పెట్టి నిర్ధారించుకుని తిరిగి యధా విధిగా జిఐ వైరును గోడౌన్‌లో ఉంచినట్లు తెల్సింది. దీనిపై ఉన్నతాధికారుల తనిఖీలో గోడౌన్‌లో ఉండాల్సిన స్టాక్ కన్నా ఐదారు టన్నులు తక్కువ ఉన్నట్లు తెల్సింది. దీని విలువ దాదాపు రూ.5 లక్షల వరకు ఉంటుందని తెల్సింది. దీనిపై గత సిఎండి తాత్సారం చేసి చర్యలు తీసుకోకుండానే వెళ్లి పోవడంతో కొత్త సిఎండి అయినా చర్యులు తీసుకుంటారా లేదా అన్నదానిపై ట్రాన్స్‌కో వర్గాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. గోడౌన్‌అవకతవకలపై తనిఖీ అధికారుల నివేదికతోపాటు కార్యాలయంలోని సిసి కెవెరాల డేటాను పరిశీలించినా నిగ్గుతేలుతుందని పేర్కొంటున్నారు. అయితే సిఎండి మార్పుతో ఇంటి దొంగకు సహకరిస్తున్న అధికారులు ఈ వ్యవహారాన్ని తప్పుదారి పట్టించేందుకు యుసి (యుటిలైజేషన్ సర్టిఫకేట్)ని డివిజన్ పరిధిలోని వీరితో సంబందాలు ఉన్న అధికారులచే జిఐ వైరు వినియోగించినట్లు రికార్డులు తయారు చేసి సిద్ధం చేసుకుంటు న్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో గోడౌన్ ఎఇతో పాటు మరికొంద రు అధికారులు కుమ్మకైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనికి తోడు గోడౌన్‌కు వచ్చే స్క్రాప్ విక్రయాల్లోనూ వీరు ఆరి తేరి పోయినట్లు విమర్శలున్నాయి. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పాత కండక్టర్ వైరు, ట్రాన్స్‌పార్మర్ విడిభాగాలు, ఇతర వస్తువులు అన్నీ సంవత్సరాలనికి ఒక సారి వేలం నిర్వహించి విక్రయిస్తారని తెల్సింది. అయితే అడ్డ దారుల్లో అలవాటు పడిన గోడౌన్ ఎఇ విక్రయించిన దాని కంటే ఎక్కువ ఇస్తూ రికార్డుల్లో తక్కువ నమోదు చేస్తూ భారీ మొత్తంలో జేబులో వేసుకుంటున్నట్లు తెల్సింది. ఈ



విషయంపైనా విజలెన్స్ అధికారులు ఆరా తీయాల్సి ఉంది. ఈ వ్యవహారాలన్నింటిలోనూ దగ్గరలో ఉన్న వే బ్రిడ్జి రికార్డులను పరిశీలించినా అవకతవకలు వెలుగు లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విధంగా ఒక్కదానితోనే కాదని గోడౌన్‌కు సరఫరా అయ్యే అన్ని పరికరాల్లోనూ చేతి వాటం ప్రదర్శిస్తూ జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏ వస్తువు కావాలన్నా వినియోగ దారులను దుకాణాలకు పంపుతూ జేబులు నింపు కుంటున్నారు. గూడూరు ప్రాంతంలో విస్తారంగా ఉన్న ఆక్వా పరిశ్రమ కారణంగా ఇక్కడకు వచ్చేందుకు అధికారులు పెద్ద ఎత్తున లాబీ చేయించుకు రావడం అడ్డదారుల్లో వినియోగదారులను దోచుకోవడం పరిపాటి గా మారింది. ఇలాంటి అధికారులపై ప్రభుత్వం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. గూడూరు నెల్లటూరు గోడౌన్‌లో అవకతవకలు వెలుగులోకి వచ్చి నెల మారిపోయి సిఎండి మారినా ఉన్నతాధికారులు తాత్సారం చేయడం వెనుక గోడౌన్ పర్యవేక్షణా ధికారితోపాటు అందులో అంట కాగుతున్న పైఅధికారులను కాపాడే ప్రయత్నమే కారణమని దీనిపై కొత్త సిఎండి దృష్టి పెట్టి విచారణ జరిపించాల్సి ఉంది. ట్రాన్స్‌కో విజలెన్స్ విభాగం ఈ వ్యయహారంపై నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంలో ఇంటి దొంగలతో వాల్లకున్న అవినాభావ సంబంధమేనని విమర్శలు వస్తున్నాయి. కొత్త సిఎండి అయినా గూడూరు నెల్లటూరు గోడౌన్ అక్రమాలపై పూర్తి స్తాయి దర్యాప్తు చేయించి కఠిన చర్యలు తీసుకోవల్సి ఉంది.

# వెటర్నరీ డీన్‌గా డాక్టర్ ఆర్‌వి.సురేష్ కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి ఇంఛార్జ్ డీన్ (పశువైద్య శాస్త్రం)గా డాక్టర్ ఆర్.వి.సురేష్ కుమార్ నియమితుల య్యారు. ప్రస్తుతం డీన్‌గా ఉన్న డాక్టర్ వీర బ్రహ్మయ్య పదవీ కాలం మంగళవారంతో ముగియనుంది. సీనియర్ ప్రొఫెసర్ అయిన సురేష్ కుమార్‌ను డీన్గా నియమిస్తూ వీసీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే డిఎస్‌ఏగా డాక్టర్ జె.వి.రమణ పదవీకాలం కూడా మంగళవారంతో ముగియనుండడంతో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వైకుంఠరావును ఇంఛార్జ్ డిఎస్‌ఏగా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ చెంగల్రాయులు పదవీకాలం 16వ తేదితో ముగియనుండడంతో, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఆదిలక్ష్మమ్మను నియమిస్తూ ఉపకులపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు అధికారులు 3 నెలలు పదవి లో ఇంచార్జ్ అధికారులుగా పనిచేస్తారని యూనివర్శిటీ అధికారికంగా ప్రకటించారు.




# శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో నూతన వధూవరులు నార్ని నితిన్ దంపతులతో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మి ప్రణతి, ప్రముఖ బాలీవుడ్ సినీ నిర్మాత ఎక్తా కపూర్, సినీ కథానాయకి క్రితి శెట్టి, ప్రముఖ దర్శకుడు వెంకీ కుడుములలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయం రంగనాయకుల మండపంలో సినీ ప్రముఖులకు వేదపండితులు ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.









# ఎస్వీయూ మాజీ వీసీకి ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత 15 నెలల సుదీర్ఘంగా ఇంచార్జి ఉపకులపతిగా సమర్ధవంతమైన సేవలందించిన ఆచార్య అప్పారావుకు నూతన వీసీ ఆచార్య నర్సింగరావు ఘనంగా సన్మానించారు. సోమవారం వీసీ ఛాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ప్రిన్సిపాల్స్, డీన్లు, పరిపాలన



అధికారులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. వీసీ ఆచార్య నర్సింగరావు మాట్లాడుతూ ఎస్వీయూ పాలనా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిపాలన పరంగా మంచి నిర్ణయాలతో ప్రగతిపథంలో విశ్వవిద్యాలయాన్ని నడిపించిన అప్పారావు సేవలను గుర్తించుకోవాలన్నారు. మునుముందు కూడా వారి ఆలోచనలను, అనుభవాలను పూర్తిగా తాను ఉపయోగించుకుంటానని తెలిపారు. అనంతరం మాజీ వీసీ అప్పారావు మాట్లాడుతూ తృప్తిగా, నిజాయితీగా చదువుకున్న విశ్వవిద్యాలయానికి సేవ చేసే అవకాశం రావడం తన అదష్టమని, 15 నెలల కాలంలో తనకు సహకరించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. తను విశ్వవిద్యాలయ అధికారుల నుంచి ఏ సహకారం కోరినా అందించేందుకు సిద్ధంగా వున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ

(మొదటిపేజీ తరువాయి)




అక్రమార్కులతో లాలూచి పడుతున్న అధికారులు ఎంతైనా కట్టుకోండి మాకు ఇచ్చేది ఇవ్వండి అంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తు న్నట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ అవినీతి అక్రమాలను అంతం చేసే విధంగా 'ప్రజాపాలన' దిశగా అడుగులు వేయాలని జిల్లాస్థాయి అధికారులు ఆదేశాలతో సమీక్ష సమావేశాలు జరిపి చర్యలు తీసుకోవాలని కోరిన ఆర్ అండ్ బి, అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఇందుకు నిదర్శనమే ఓజిలి బస్టాండ్ వద్ద రోడ్డు ఇరువైపులా అక్రమంగా నిర్మాణాలు నిర్మించి దుకాణాలు నిర్మిస్తున్న ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పత్రిక ల్లో కథనాలు వస్తున్న అధికారులు పట్టించుకోకపో వడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేని రోడ్డుకి ఇరువైపు అక్రమ నిర్మాణాలు నిర్మించి కోట్ల రూపాయలు ప్రభుత్వాదానికి గండి కొడుతున్నారు. దీనికి విద్యుత్ అధికారులు అక్రమ నిర్మాణాలకు, దుకాణాలకు విద్యుత్తును అందిస్తున్నారు. యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులు సమ్మతితోనే కొంతమంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా రోడ్డు పక్కన స్థలాల్లో షాపులు నిర్మిస్తున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొంత కాలంగా ఇదే వ్యవహారం కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నాడు.

# ఆరు తర్వాత బయటికి రాకండి

## వేదిక్, ఎస్వీయూ విద్యార్థులకు అటవీశాఖ హెచ్చరిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేదిక్ వర్సిటీ, ఎస్వీయూ ప్రాంతాలలో చిరుత సంచరిస్తోందని విద్యార్థులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని వర్సిటీ, అటవీశాఖ అధికారులు హెచ్చరి కలు జారీ చేశారు. ఈ మేరకు ఇప్పటికే వర్సిటీలలో చిరుత సంచారం చేసే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి రెండుగంటల సమయంలో వేదక్ వర్సిటీలోని శైక్షిక (అకాడమిక్) భవనముల వద్ద చిరుత సంచరించిందని, అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే విద్యార్థులకు సమాచారం అందించారని తెలిపారు. ఎస్వీయూ, వేదిక్ వర్సిటీలలో అటవీశాఖ చిరుత కోసం సుమారు నాలుగు బోన్లను ఏర్పాట చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు సాయంత్రం ఆరు తర్వాత బయటకు రావద్దని నిషేదాజ్ఞాలు విధించారు.



# పీజీఆర్ఎస్ అర్జీదారులపై పరిష్కారం చూపాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 290 అర్జీలు... కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో





వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, సుదూర ప్రాంతం నుండి వచ్చు ప్రజలకు టి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజిఆర్ ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిఆర్ఓ నరసింహులుతో పాటు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీక రించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. పీజీఆర్ఎస్‌లో 290 అర్జీలు వచ్చాయని సంబంధిత అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించా లని స్పందనకు హాజరయిన వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా కాణిపాకం ప్రైవేట్ లాడ్జిలు

(మొదటిపేజీ తరువాయి)



ఇందులో 10 శాతం లాడ్జిల మినహా మిగిలిన అన్ని వసతి సముదాయాల్లో ఇలాంటి వ్యభిచార కార్యకలాపాలే అధికం గా జరుగుతోందని కూడా కాణిపాకంలోని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిజమైన భక్తులు ఎవరో ఇలాంటి అరాచక కార్యక్రమాలకు పాల్పడేవారు ఎవరో గుర్తించలేని స్థితిలో లాడ్జిల నిర్వహణ ఉంటున్నట్లు కూడా చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఈ అరాచకాలు అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అప్పట్లో ఈ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జరిగింది. ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆలయ పవిత్రతను కాపాడడంలో వీరు కూడా ముందుకు రాకపోవడంతో లాడ్జి నిర్వాహకుల ఆగడాలు శృతిమించి నిత్యం అసాంఘిక కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారని ఆరోపణలు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారికి ఇక్కడ ఏ లాడ్జి ఎలా ఉంటుందో తెలియక అసలు ఇక్కడ ఏమి జరుగుతుందో అర్థం కాక దేవాలయా నికి సంబంధించిన గదులుదొరకని పరిస్థితుల్లో లాడ్జిలను ఆశ్రయిస్తు న్నట్లు తీర వారు లాడ్జిలో దిగిన వెంటనే రాత్రి వేళల్లో ఇలాంటి ఆసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తక్షణం లాడ్జిని ఖాళీ చేసి వెళ్ళిపోతున్న సంఘటనలు కూడా అనేకం ఈ ప్రాంతంలో చోటు చేసుకున్నాయని తెలుస్తోంది. నిబంధన మేరకు ఉండవలసిన లాడ్జీలు కొన్ని ఎలాంటి నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ఎక్కడప డితే అక్కడ నిర్మిస్తుండడంతో ఇలాంటి అరాచకాలు అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోవడం సర్వసాధారణమైంది. ప్రస్తుత కూటమి పార్టీకి చెందిన కొంతమంది దీనిపై స్పందించాల్సి ఉండగా వారు కూడా వీరితో భాగస్వామిలై అసాంఘిక కార్యక్రమాలకు ఆజ్యం పోస్తున్నారని కూడా తెలుస్తోంది. ఆలయప్రాంగణం పరిధిలో ఉండే పోలీసు అధికారులు నిత్యం గస్తీ తిరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు జరిగే లాడ్జిలపై ప్రత్యేక నిఘవేయడం లేదన్న ఆరోపణలు కూడా గుప్పు మంటున్నాయి. కాణిపాక ప్రధాన ఆర్చ్ ప్రవేశ ద్వారం సమీపంలోని ఓ వసతి సముదాయంలో నేటి దినపత్రిక సూర్య ఆకస్మిక తనిఖీ చేయగా అక్కడ వసతి గృహ నిర్వాహకుడు వ్యభిచార వీటుల ద్వారా వ్యభిచారం చేయిస్తున్న సన్ని వేశాన్ని ఫోటోలో చిత్రీకరించడం జరిగింది. దీనిపై ప్రశ్నిస్తే మీకు చేతనైంది చేసుకోగలరు మేము ఒక్కరే కాదు కాణిపాక ఆలయ పరిధిలో 90% లాడ్జిలలో ఇవే జరుగుతున్నాయి అని బాహాటంగా చెప్పడం చూస్తే ఈ ప్రాంతంలో ఈ వ్యభిచార ముఠ ఏ మేరకు తమ అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆలయ ప్రతిష్టను ఏ విధంగా దిగజారిస్తుందో తెలుస్తోంది. ఆలయ అధికారులకు ఏమాత్రం సంబంధంలేని ఈ ప్రైవేటు లాడ్జిల నిర్వహణ పై పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి అరాచకాలను అడ్డుకట్టుకోలేము అని గ్రామస్తులు వాపోతున్నారు. ఏది ఏమైనా ఆలయం వెలసిన ఈ కాణిపాక గ్రామంలో ఉన్న లాడ్జిలపై నిరంతరం ప్రత్యేక ఉంచడంతోపాటు లాడ్జిలను ఆశ్రయించే వారి వివరాలను పక్కాగా పొందుపరిస్తే ఎవరు నిజమైన భక్తులు ఎవరు వ్యభిచార భక్తులు తెలియక మానదు. అలాగే నిత్యం వ్యభిచారమే వ్యాపారంగా మార్చుకుంటున్న మరికొన్ని లాడ్జిలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం - సేవ్‌గర్ల్ చైల్డ్ అవేర్నెస్ వీక్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా ఆడపిల్లను రక్షించుకుందాం- సేవ్‌గర్ల్ చైల్డ్ అవేర్నెస్ వీక్‌పై బ్యానర్‌ను కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమము అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కేజీబీవీ స్కూల్స్, ఇతర స్కూల్స్ నందు ఐసిడిఎస్ వారి సహకారము సమన్వయముతో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది. సదరు కార్యక్రమమునకు డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శాంత కుమారి, జిల్లా ఎమినైజేషన్ అధికారి,మంజుల, డిపిహెచ్ ఎన్ఓ, షేక్ ఖాజావలి, డి ప్యూటీ డెవెూ, మురళి కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారు.



## పీజీ ఆర్ఎస్ వినతులను సత్వరమే పరిష్కరించండి

**- నగర సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తొమ్మిది వినతులు అందినట్లు నగర సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ తెలిపారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొండమల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేకపూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంక రించారు. స్వామివారికి పాలాభిషేకంచేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## వెదురుకుప్పం ఎస్టీ కాలనీకి పైపులైన్ పనులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఎస్టీ కాలనీకి పైప్లైన్ పనులు ప్రారంభించినట్లు వెదురుకు ప్పం ఎంపీటీసీ రాధికాపురందర్ రెడ్డి తెలిపారు. వెదురుకుప్పం ఎస్టీ కాలనీకి ఇంటింటికి నీరు అందించాలన్న దృక్పథంతో మండల నిధులనుంచి 3.7 లక్షల రూపాయలు వెచ్చించి పనులు ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. పైపులైన్ న్ ద్వారా ఇంటింటికి నీరు అందే అవకాశం ఉన్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బత్తల చిరంజీవి రెడ్డి, పేట రమేష్ రెడ్డి, మెకానికల్ వాసు లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి పచ్చి కాపురం ప్రధాన రహదారి సి రామాపురం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘ టన సోమవారం చోటుచేసుకుంది పోలీసులు వివరాల మేరకు కొత్త కండిగ గ్రామానికి చెందిన సురేంద్రబాబు 63 రైతు మార్కెట్లో కూరగాయలు అమ్ముకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా రామాపురం సమీపంలోని విల్లాస్ వద్ద టిప్పర్ ఢీకొని సురేంద్రబాబుఅక్కడికక్కడే మృతి చెందాడు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారుశవపంచినామా నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని పుత్తూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు సురేంద్ర బాబు మృతితో కొత్త కండ్రిగగ్రామంలో విషాద చాయలనుకున్నాయి.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రిక ఆవిష్కరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం విద్యా వనరుల కేంద్రం లో జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా విద్యార్థులలో సైన్స్ పట్ల మక్కువ పెంపొందించడం కొరకు నిర్వహిస్తున్నటువంటి చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రి కలను మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్ మనోజ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ పోటీ పరీ క్షలు పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18 వ తారీఖున మండల స్థాయిలో నవంబర్ ఒకటో తేదీ జిల్లా స్థాయిలో నవంబర్ 23 వతేదీ, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో నిర్వహిస్తారని జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వేణుగోపాల్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీంద్ర, వేణుగోపాల్‌రెడ్డి, కన్నయ్య,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** సెవెన్ హిల్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు ఫార్మసీ విద్యార్థులు నూతన పరిశోధనలపై దృష్టి సారించాలని, సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు సూచించారు. వెంకట రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం ఫార్మకో విజిలెన్స్ ఇన్ ఇండియా రోల్ ఇన్ (డ్రగ్స్ సేఫ్టీ అండ్ కెరీర్ అవకాశాలు అను అంశంపై జాతీయ వర్క్ షాపులు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, ఫార్మకో విజిలెన్స్ భారతదేశంలో ఎంతో అభివృద్ధి సాధించిందని ఈ కోర్సుతో విద్యార్థులకు అపార ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఫార్మా రంగానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. జాతీయ వర్క్ షాప్ ల వలన విద్యార్థులకు నూతన నూతన పరిజ్ఞానం పరిశోధనా దృష్టి, వృత్తిలో నైపుణ్యత పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నైపర్ గోవహాటి ఇండియన్ ఫార్మకోపియా కమిషన్ ఆఫ్ సైంటిఫిక్ తోట ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** జీఎస్టీ 2.0లో భాగంగా జీఎస్టీ శ్లాబుల క్రమబద్ధీకరణ ద్వారా పన్నులు తగ్గించి ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందని సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జీఎస్టీ తగ్గింపు అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం గాంధీ విగ్రహ కూడలిలో నగరపాలక సంస్థ, కార్మిక శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పన్నుల తగ్గింపుపై అవగాహనలో భాగంగా ఫ్లిప్ కార్ట్ , అమెజాన్ గిగ్ వర్కర్ల ద్వారా ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు నగర పాలక నోడల్ అధికారి, వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేష్



కుమార్, సహాయ కార్మిక అధికారులు ఎం.రాజయ్య, ఆనంద్ బాబు, పరిశ్రమల శాఖ డిడి సూరిబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కల్తీ సారాపై వైకాపా నిరసన



**(శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నారా వారి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దన్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళ హస్తి నియోజకవర్గం వైఎకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మున్నా రాయల్, యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్ ,గోర, ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ ముని కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, ఫజల్, నారాయణ, శివ కుమార్ యాదవ్,గఫూర్,ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,పులి రామచంద్ర, కంచి గురవయ్య,ముత్తు ,కుమార్ ,అస్లాం, సుమతమ్మ, సాగిర బి, షర్మిల రాగూర్, భారతమ్మ, చెంచయ్య నాయుడు, భాస్కర్ ముదిరాజ్, గంగాధరం, జనార్దన్ యాదవ్, మునిశేఖర్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, మనోహర్, రంగయ్య, టైలర్ శ్రీను, విజయ భాస్కర్ రెడ్డి, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, కేశవ, సతీష్,సూర్యా,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే నకిలీ మద్యం

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు పాలనలో ఎప్పుడూ మద్యం స్కామ్ లే ఉంటాయని చంద్రబాబు మాట్లాడిన 'దుష్టుల పాలన'కు కూటమి సర్కార్ అద్దం పడుతోందని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో కుటీర పరిశ్రమలా నకిలీ మద్యం వ్యాపారం సాగుతుందని, తద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్ల రూపాయల దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం నాయుడుపేట లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి,ఓజిలి ఎంపీపీ గద్దం అరుణ రెడ్డి, పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి,నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి వైసీపీ మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైసీపీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, దొరవారిసత్రం మండలవైసీపీ అధ్యక్షులు రాహుల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి,సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,వైసిపి నియోజకవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్, కౌన్సిలర్ కావేరిపాకం అశోక్ కుమార్,వైసిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి,బైనా మల్లికార్జున్ రెడ్డి,నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,పేట చంద్రారెడ్డి,షేక్ రహంతుల్లా,పేర్నాటి రాహుల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పరిశోధనల్లో ప్రగతి సాధించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 75 ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్వీ యూనివర్సిటీ నూతన పరిశోధనల్లో మరింత ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలని వీసీ నరసింగరావు పిలుపుని చ్చారు. ఎస్వీయు నూతన వీసిగా నియమితులైన నరసింగరావును ఫిజిక్స్ అధ్యాపక బృందం మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వీసీ నరసింగరావును శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఫిజిక్స్ విభాగం బోధన, పరిశోధన రంగాల్లో మంచి ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. భవిష్యత్తులోనూ పరిశోధనల్లో ప్రగతిని సాధించేందుకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి దేవప్రసాదరాజు, హుస్సేన్, పద్మావతి, రాజగోపాల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రుద్రమదేవి పాల్గొన్నారు.

## నాటు తుపాకీ స్వాధీనం వ్యక్తి అరెస్ట్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీసు నందు ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో సోమవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీరా ములు మాట్లాడుతూ సోమల మండలం అనెమ్మగారి పల్లి గ్రామానికి చెందిన అటవీ ప్రాంతంలో రత్నయ్య కుమారుడు బోయ కొండయ్య నాటు తుపాకీ తోతిరుగుతూన్నట్లు సమాచారం రావడంతో బీట్ అధికారులుబోయకొండయ్య ను అతని వద్ద గల నాటు తుపాకీ, ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారని, అతన్నికోర్టులో హాజరు పరుస్తున్నామన్నారు.

## వెటర్నరీలో దళిత మహిళకు వేధింపులు

**- ప్రొఫెసర్ సూర్యనారాయణ ను సస్పెండ్ చేయాలి**

**- వీసికి వైఎస్ఆర్పీపీ విద్యార్థి సంఘం వినతి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీ వెటర్నరీ యూనివర్శిటీలో విధులు నిర్వహిస్తున్న దళిత మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధిస్తున్న కీచక ప్రొఫెసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వెటర్నరీ యూనివర్శిటీ వీసీ జేవీ.రమణ, రిజిస్ట్రార్ వినుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో టెక్నికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ సూర్యనారాయణ, దళిత మహిళ ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, లైంగిక ఆరోపణపై పూర్తి విచారణ చేసి సస్పెండ్ చేయాలన్నారు. గత కొంత కాలంగా వెటర్నరీ యూనివర్సిటీలోని మహిళా విద్యార్థులకు, ఉద్యోగులకు, భద్రత లేకపోయిందని వాపోయారు. మహిళలపై లైంగిక దాడి జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని, లైంగిక వేధింపులకు గురి చేసిన వారు ఎవరైనా సరే శిక్షించాలని వీసీను కోరారు. అదేవిధంగా విద్యార్థుల పరీక్ష ఫలితాలను సకాలంలో విడుదల చేయకుండా కొంతమంది ప్రొఫెసర్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా వెటర్నరీ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వైయస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, పవన్, నవీన్, వినయ్, వంశి, ప్రశాంత్, లిఖిత్ పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ ప్రయోజనాలు -ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



పలమనేరు మేజర్ న్యూస్: పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జి.ఎస్.టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు.ఎన్. అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టి పై తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆయన వివరించారు. అనంతరం అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. ఏ ఏ ఉత్పత్తులపై ఎంత మేర జీఎస్టి తగ్గుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వ్యాపారస్తులకు ఆయన సూచించారు. తదనంతరం కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి.రమణారెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా పీర్, బిఆర్సి కుమార్, మదన్, కిరణ్, శ్రీధర్, అమరనాథ రెడ్డి, రూపేష్, సుధాకర్, జనసేన నాయకులు హరీష్, అరుణ్, సుధాకర్, వెంకటరమణ, జన, జగ్గా, మురళి, బాలాజీ, నదీమ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విసీకి టైం స్కేల్ ఉద్యోగులు సన్మానం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన విసి ప్రొఫెసర్ తాతా నర్సింగరావును ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నికల్ టైం స్కేల్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం విసి ఛాంబర్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వీసీని సన్మానించిన వారిలో టెక్నికల్ టైం స్కేల్ సభ్యులు సురేష్, సోమశేఖర్, అనిల్ కుమార్, రమణయ్య శాంతారావు, ఏ.కే .నాయుడు చలపతి, దాము, రాజశేఖర్ ఉన్నారు.

## కల్తీ సారా నియంత్రణకు వైకాపా నేతల నిరసన



చంద్రగిరి, మేజర్‌న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో కల్తీ సారా నియంత్రణకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కదం తొక్కారు. కల్తీసారా, బెల్టు షాపుల నిర్వహణ, గుడి, బడి అన్న తేడాలు లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు సాగించడాన్ని వ్యతిరే కిస్తూ చంద్రగిరిలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అంతకు ముందు ర్యాలీగా వెళ్లిన చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వ యకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడెక్కడ నకిలీ మద్యం బయటపడింది, అందులో పాత్రదారులైన టీడీపీ నేతలు ఎవ్వరు అన్న విషయా లను ప్రజలందరికీ తెలిసేలా ఫ్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయం వద్ద -మాజీ ఎమ్మెల్యే నిరసన



పలమనేరు మేజర్ న్యూస్: స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ సారథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలలాగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వైన్‌షాప్‌ల్లో వెంటనే తనిఖీలు చేయాలి. ఏది అసలు మద్యమో, ఏది నకిలీదో, కల్తీదో తేల్చాలి?ఈ వ్యవహారం వెనుక ఉన్న టీడీపీ నేతలను అరెస్ట్ చేయాలి?ఎక్సైజ్ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు. అనంతరం ఎక్సైస్ సీఐకు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి,హేమంత్ కుమార్ రెడ్డి, చెంగారెడ్డి, ప్రహ్లాద, మురళీకృష్ణ, నాగరాజ్, బాగా రెడ్డి, చలపతి రెడ్డి, చంద్ర, శ్యామ్, హైదర్, ముజ్జు, నరేష్, శ్యాంసుందర్ రాజ్, ప్రసాద్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, కమల్, హేమంత్, వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రొత్తగా జాయిన్ అయిన టీచర్లకు అభినందనలు



పలమనేరు మేజర్ న్యూస్: మెగా డీఎస్సీ 2025 లో భాగంగా పలమనేరు మండలంలో గజ్జల వారి పల్లె లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో రాజ్ కుమార్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండిపేట కోటూరులో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ లో చిన్నారెడ్డి పలమనేరు మండలంలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరిని మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాలసుందరం, అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు.

## హెల్మెట్ ప్రాణ రక్షక కవచం" అనే సందేశంతో అవగాహన కల్పించిన తిరుపతి పోలీసులు



తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణచారి పర్యవేక్షణలో, సోమవారం ఉదయం మ్యాంగో మార్కెట్ యార్డ్ సమీపంలోని గరుడ వారధి వద్ద ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులు ఒక పువ్వు అందించి, "హెల్మెట్ %-% ప్రాణ రక్షక కవచం" అనే సందేశంతో అవగాహన కల్పించారు.అలాగే, గరుడ వారధి పై గరిష్ట వేగ పరిమితి 30 కిమీ/గంట మాత్రమేనని గుర్తుచేసి, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రతి ప్రాణం విలువైనది %-% చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది" అనే సందేశాన్ని పోలీసులు ప్రజల్లో విస్తృతంగా పంచారు. తిరుపతి జిల్లా పోలీసులు ప్రజల భద్రతను ప్రధాన ధ్యేయంగా చేసుకుని, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐలు సంజీవ్‌కుమార్, సుబ్బరామిరెడ్డి, ఎస్సైలు బాలాజీ, విజయలక్ష్మి, ట్రాఫిక్ సిబ్బంది, నారాయణ స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని సన్మానించిన శివాలయ కమిటీ ఛైర్మన్



పలమనేరు మేజర్ న్యూస్: పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కలసి సన్మానించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గా ఆర్. మురళీకృష్ణ, సభ్యులుగా జి. మంజు, పెద్ద రెడ్డప్ప,మోహన మురళి,వీరప్ప,మోహన ప్రియ, సుజాత, భువనేశ్వరి, సరిత, ప్రసాద్, కుమారస్వామి, సత్యవతి బాబులు ఉన్నారు. ఆలయ కమిటీలో చోటు కల్పిం చినందుకు ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలి యజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల మనోభావాలకు అనుగుణంగా కమిటీ సభ్యులు పనిచేయాలని ఈ సంద ర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడిగా నకిలీ మద్యం విక్రయాలు : మాజీ ఎమ్మెల్యే



బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ కమిటీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త ఇంచార్జి డాక్టర్ సునీల్ కుమార్ సోమ వారం ఉదయం చిత్తూరు పట్ట ణంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు పూతలపట్టు నియో జకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా సునీల్ కుమార్ ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించి సంబంధిత అధికారుల వినతి పత్రం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి కూటమి ప్రభుత్వంలో నాయకులు అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ కోట్లకు కోట్లు పడగలెత్తు తున్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర పాల ఏకిరి కమిటీ అధ్యక్షులు మాజీ జెడ్పి జిల్లా చైర్మన్ ఎం బి కుమార్ రాజా, బంగారుపాలెం మండలం, ఐరా ల మండలం, తవణం పల్లి మండలం పూతలపట్టు మండలం యాద మరి మండల కన్వీనర్లు రామచంద్ర రెడ్డి బుజ్జిరెడ్డి, హరినాథ్ రెడ్డి, ధనంజయ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, కాణిపాకం ఆలయ మాజీ కమిటీ చైర్మన్ ఆవులు మోహన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రకాష్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ జాయింట్ కార్యదర్శి జన్నావుల సురేంద్ర, సీని యర్ నాయకుడు లలితా థామస్,కిషోర్ కుమార్ రెడ్డి, అన్ను, నాగ రాజా, శైలేష్ బాబు, పాల్ రాజ్, గజేంద్ర, రఘుపతి రాజు, పార్టీ కార్య కర్తలు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేయండి




యాదమరి, మేజర్ న్యూస్: మండలానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో సేవలం దించాలని ఎంఈఓ రుక్మిణి అన్నారు.సోమవారం ఆమె స్థానిక మానవ వనరుల కార్యాలయం నందు డీఎస్సీ ద్వారా నూతనంగా ఎన్నికయ్యి మండలానికి వచ్చిన ముగ్గురు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా తగిన కృషి చెయ్యాలని అన్నారు.విద్యార్థులకు చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి వారి ఎదుగుదలకు దోహదం చేయాలని అన్నారు.అనంతరం కొత్తగా ఎంపికయిన టీచర్లకు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి,మండల అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై, యూటీఎఫ్ నాయకులు సర్దార్ శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ కోదండరామస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ

చంద్రగిరి, మేజర్‌న్యూస్: చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి కొలువు నిర్వహిం చారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ ద్వార పూజ, కుంభారాధన, హోమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షి ణగా సన్నిధికి వేంచేపు చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, 12 మంది ఆళ్వార్లు, శ్రీ భక్త ఆంజనేయస్వామివారు, శ్రీ విష్వక్సేనుల వారికి, శ్రీ గరుడాళ్వార్‌కు, యాగశాలలోని హోమగుండాలకు, బలిపీ ఠానికి, ధ్వజస్తంభానికి, విమానగోపురానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటల నుండి ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూప రింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ముని హరిబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం చైర్మన్‌కి కోలా ఆనంద్ శుభాకాంక్షలు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ : శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున ,స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ గా పోతుగుంట రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులుగా మా కుటుంబ సభ్యురాలు కోడె కాంతి వర్ధిని నియమితులైయిన శుభ సందర్భంగా సోమవారం శ్రీశైల పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగిన వారి ప్రమాణస్వీకారం మహోత్సవంలో కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, రాష్ట్ర బిజెపి సంస్థగత ప్రధాన కార్యదర్శి యన్. మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది.

## టీటీడీకి రూ.95లక్షలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** అంతే కాకుండా హైదరాబాద్‌కు చెందిన ఏడీఓ ఫౌండేషన్ అనే ఎన్జీవో సంస్థ సోమవారం



టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.75 లక్షలు విరాళంగా అందించింది. అదేవిధంగా బెంగుళూరుకు చెందిన ఎం.రాకేశ్ రెడ్డి సోమవారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.10లక్షలువిరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. అదే విధంగా తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ ఆదివారం రాత్రి టీటీడీ ఎస్వీ విద్యాదానం ట్రస్టుకు రూ.10లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతిలోని టిటిడి అదనపు ఈఓ క్యాంపు కార్యాలయంలో అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్‌ను అందజేశారు.



## ప్రజలకు న్యాయం చేయడమే మా లక్ష్యం : ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రజల



సమస్యలకు చట్టబద్ధ పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది. మొత్తం 34 ఫిర్యాదులు స్వీకరించిన చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధ విచారణ జరిపి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు."ప్రజల సమస్యలపై న్యాయం జరిగేలా పోలీసులు నిబద్ధతతో పనిచేయాలి. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పీని, అదనపు ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇన్‌ఛార్జ్ రాజశేఖర రాజుని, చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ సాయినాథ్‌ని కలుసుకుని తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన న్యాయం చేయడమే మా లక్ష్యమని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీసు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

## ట్రాక్టర్ ట్యాంకర్ బోల్తా.. ఒకరు మృతి

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ట్రాక్టర్ ట్యాంకర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మేనకూరు సెజ్ పరిధిలోని సెంచరీ పరిశ్రమ ఎదురుగా ఉన్న రహదారిపై చోటుచేసుకుంది. గూడూరు మండలం పోటుపాలెం గ్రామానికి చెందిన బండి మణి (26) గత కొన్నేళ్లుగా ఓజిలి మండలం ముమ్మాయిపాలెంలో నివాసముంటు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం ట్రాక్టర్ ట్యాంకర్‌ను తీసుకువెళ్తున్న కంకర గుట్టను ఎక్కిన ట్యాంకర్ డ్రైవర్ మణిపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మణి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## దీపావళి పండుగకు పట్టణం నడిబొడ్డున టపాసుల విక్రయాలకు ప్రయత్నాలు

### జరగరాని ప్రాణ నష్టం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు..?

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు టపాసుల విక్రయాయాలపై ఎన్నో ఆంక్షలు విధిస్తూ



ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే..పుంగనూరు పట్టణంలో మాత్రం ప్రభుత్వ నియమావళికి వ్యతిరేకంగా టపాకాయల దుకాణాల యజమానులు సొమ్ము చేసుకోడానికి ఇటు పాలకులు..అటు అధికారులు ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. దీనికి ఉదాహరణగా గత రెండు, మూడు సంవత్సరాల క్రితం నుండి పుంగనూరులో టపాసుల విక్రయాల దుకాణాలు పట్టణం నడిబొడ్డునున్న బి.ఎం.ఎస్‌క్లబ్ ఆవరణములోనె నిర్వహిస్తు న్నారు. ఇక్కడ ఒక్కొక్క దుఖానానికి తగిన దూరం లేకపోవడం, టపాకాయల దుకాణానికి ఇచ్చిన కొలతలతో స్థలం లేకపోవడం, చుట్టూ పెద్ద ప్రహరీ గోడ, కనీసం వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడం. అగ్ని ప్రమాదం సంభవిస్తే ఫైర్ ఇంజన్ కూడా లోపలికి రావడానికి వీలు లేదు. సమీపంలో అమ్మవారి ఆలయం. ఇలా అగ్ని ప్రమాదా నియమాలకు ఉల్లంఘనగా టపాసుల విక్రయాల దుకాణాలను జనావాసంలో లేకుండా పట్టణానికి దూరంగా ఉన్న మైదానంలో ఏర్పాటు చేయాలి.కానీ పుంగనూరు మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న బి.ఎం.ఎస్ క్లబ్ ఆవరణలో అగ్ని ప్రమాదం సంభవిస్తే అంబులెన్స్ కూడా లోపలికి వెళ్లలేని చోట ప్రభుత్వ అధికారులు అనుమతులు గతంలో మాదిరిగా ఇవ్వరాదని, ఒకవేళ గతంలో దుకాణాలు నిర్వహించిన చోటే అనుమతులిస్తే అగ్ని ప్రమాదంలో జరగరాని ప్రాణ నష్టం జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రజలు వాపోతున్నారు.గత నెలలో ఇదే పుంగనూరులో లైసెన్సులు లేని పలు దుకాణాలకు సంబందించిన గోడౌన్‌లలో నిల్వ ఉంచిన లక్షల రూపాయలు విలువ చేసే అక్రమ టపాసుల గోడౌన్లపై పోలీసులు దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకున్నారు.ఇప్పుడు రెవెన్యూ, పోలీస్ శాఖ అగ్నిమాపక శాఖల అధికారుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ఇలాంటి స్థలాన్ని మళ్లీ ఎంపిక చేయరాదని ప్రజలు మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

## ఎంఈఓలకు జాయినింగ్ రిపోర్ట్ అందజేసిన నూతన ఉపాధ్యాయులు

**తడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన మెగా డీఎస్సీ 2025 నియామకాల్లో భాగంగా తడ మండలంలో నూతన ఉపాధ్యాయులు సోమవారం మండల విద్యాశాఖ అధికారులకు జాయినింగ్ రిపోర్టు అందజేశారు. వీరికి మండల విద్యాశాఖ అధికారులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ముగ్గురికి పల్లి పేట కుప్పం, ఇరకం, గ్రద్ద గుంట గ్రామాలలో ఉన్న పాఠశాలలకు నియమించారు. అదేవిధంగా మోడల్ ప్రైమరీ పాఠశాలకు పాఠశాల అసిస్టెంట్లుగా భీముని వారి పాలెం పూడి కుప్పం రామాపురం కుప్పంకు నియమించారు మరియు క్లస్టర్ ఉపాధ్యాయులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడ నందు ముగ్గురు ఉపాధ్యాయులను, వాటంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను నియమించినట్లు తడ మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

జనం కోసమే నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలోని నీవా నది పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరిగిన నేపథ్యంలో నగర పాలక అధికారులు, తెదేపా నాయకులు అప్రమత్తంగాఉండాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశించారు. స్థానిక ప్రజలకు తక్షణ సహాయ సహకారాలు అందించాలన్నారు. నదిలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగనున్న నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వారి ఆదేశాలతో నగర పాలక అధికారులు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వేకువ జాము నుంచే నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. వరద ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. కల్వర్టర్లు, వంతెనల వద్ద ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా రాకపోకలను నియంత్రించారు. వీరభద్ర కాలనీ, దోభీ ఘాట్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల ముందుకు నీరు చేరడంతో స్థానికులకు ఉదయం అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, తహశీల్దారు కులశేఖర్, ఎంహెచ్వో డా.లోకేష్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, నాయకులు వరలక్ష్మీ, భువనేశ్వరి, ఆనంద్, సబిత, రాజశేఖర్ పాల్గొన్నారు.







విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు 2.యాదమరి
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## వాకాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధిపై సమీక్ష

**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ వైద్యాధికారి జేమ్స్ రోహిత్ ఆధ్వర్యంలో ఆస్పత్రి కమిటీ సభ్యుల అభివృద్ధి సమీక్షపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారి జేమ్స్ రోహిత్ మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఆస్పత్రి కి సంబంధించిన నాలుగు లక్షల రూపాయలతో వివిధ రకాల ఫర్నిచర్ తీసుకురావడం జరిగిందని సమావేశంలో తెలిపారు. ఆసుపత్రి కమిటీ నాయకులు, టిడిపి మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి అత్యవసరమైన సంబంధించిన విషయంలో మా వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సాయి ప్రసాద్, టిడిపి నాయకులు అరుణ్ కుమార్, డాక్టర్ రాజేశ్వరి, సమావేశంలో నాయకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియా కార్డులు పంపిణీ



**వాకాడు, మేజర్‌న్యూస్ :** మండలం లోని రెడ్డిపాలెం బిట్ వన్, బిట్టు 2, పంబలి, ఎరగాటిపల్లి గ్రామాలలో సోమవారం ఏవో దీప రైతులకు యూరియా కార్డులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మిగిలిన రైతులకు రైతు కేంద్రాలలో అందజేయడానికి కార్డులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు, యూరియా పంపిణీ కార్డులను రైతు తమ యొక్క భూ వివరాలతో పాటు ఆధార్ కార్డు చూపించి ఆయా గ్రామ వ్యవసాయకుల ద్వారా పొందవచ్చునని అన్నారు, ఈ కార్డులు ద్వారా ఎటువంటి ఆందోళన లేకుండా యూరియాను ప్రైవేటు డీలర్లు, రైతు కేంద్రాలలో, సొసైటీలో మూడు విడతలుగా పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## దర్బార్ హెూటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ జడ్పీ చైర్మన్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని జాతీయ రహదారి పక్కన లుకాస్ పురం గ్రామం కొత్తగా ఆర్టీవో ఆఫీసు ప్రక్కన దర్బార్ హెూటల్ ను సోమవారం ఉదయం ప్రదీప్ రెడ్డి ప్రారంభించినారు, ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు రాష్ట్ర పాల ఏకిరి కమిటీ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడు ఎం బి కుమార్ రాజా మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న, వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త సోషల్ మీడియా కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాధవ నాయుడు, రఘుపతి రాజు, కార్యక్రమం నందు పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.



## పిడుగుపాటుకు మూగ జీవి బలి



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** ఆకాశం మేఘవృతమై ఉరుములు మెరుపులతో కూడిన చిరుజల్లులు కురుస్తున్న సమయంలో పిడుగుపాటుకు ఆవు మృత్యువాత పడిన ఘటన సోమవారం మండల కేంద్రమైన పెళ్ళకూరులో చోటు చేసుకున్నది. బాధితుని సమాచారం మేరకు గ్రామంలోని దళిత కాలనీకి చెందిన గంధం గుప్త కుమార్ తన పశువులను మేత కోసం వ్యవసాయ పొలాల్లో వదిలిపెట్టాడు. ఉరుములు శబ్దాలతో కూడిన వర్షం రావడం, అదే సమయంలో వ్యవసాయ పొలంలో మేస్తున్న ఆవుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో సుమారు 8వేలు నష్టం వాటిల్లినదని బాధితుడు వాపోయాడు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ అధికారులకు, రెవెన్యూ అధికారులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు.

# పశువుల మేతను కాపాడండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కొటార్వేడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వ త్తులూరు ఏఐడబ్ల్యూ రెవెన్యూ లెక్క దాఖల్లో పశువుల మేత భూమిని ఆక్రమించకుండా చూడాలని సోమవారం కార్వేటి నగరం తహసిల్దార్ నాగరాజుకు ప్రజా ఫిర్యాదుల దినోత్సవం పురస్కరించుకుని గ్రామస్తులు వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఆ గ్రామానికి చెందిన చోటా నాయకుడు ఆ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు ఈ విషయమై రెవిన్యూ అధికారులు సకాలంలో స్పందించి ఆక్రములకు గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు ఆక్రమణకు గురైతే తమ పాడి పశువులను మేపుకోవడానికి వీలు లేకుండా పోతుందన్నారు అనంతరం తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తామని పశువుల మేత భూమిని కాపాడుతామని హామీ ఇచ్చారు దీంతో వారు అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్లారు. మండలంలో 26 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. మండలంలో కేవలం 6 మంది వీఆర్వోలు పనిచేస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల పనులు ఆలస్యం అవుతుందని ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న వీఆర్ఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

## విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు గేరీగ నాగరాజు ఆధ్వర్యంలో ఆత్మనిర్భర భారత్ అభి యాన్, విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు అని కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ మనదేశంలో ఉన్న కుటీర పరిశ్రమలను, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని స్వదేశీ వస్తువు లను కొనుగోలు చేయాలని విదేశీ వస్తువులు వాడకం తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా కార్యదర్శి అబ్బారెడ్డి వెంకటరమణ నాయుడు, రొంపిచెర్ల ఏఎం సి డైరెక్టర్ ముచ్చింతల వెంకటరమణ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వీ వీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల చంద్రయ్యా ,పులిచెర్ల బిజెపి మాజీ మండల అధ్యక్షులు మునిరత్నం కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోదీ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**




**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రనికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామిలను తుంగలో తొక్కి, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు పన్నాగాలు పన్నుతున్న నరేంద్ర మోడీ ఏ మొహం పెట్టుకొని రాష్ట్ర పర్యటనకు వస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలని చూడడం, కడప ఉక్కును ప్రారంభించకపోవడం, తాగునీటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వంటి ఎలాంటి అభివృద్ధి పనులు చేయని ప్రధాని ఇంకా ఎవరిని మోసం చేయాలని వస్తున్నారని ప్రశ్నించారు. నరేంద్ర మోడీతో అంటకాగుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయకూడదని తెలిపారు. ఈనెల 16 వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలు ప్రాజెక్ట్ ల శంకుస్థాపనకు ప్రధాని వస్తున్నారని, సీపీఐ అద్వర్య0లో అడ్డుకుంటామన్నారూ. ఈ నెల 15వ తేదీన గూడూరులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, ఏఐటియుసి నియోజవర్గ కార్యదర్శి నారాయణ, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సునీల్, మీరా భాయ్, వెంకటయ్య , సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసమాగ్రి పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విశ్రాంతి ఉపాధ్యాయురాలు మరియు స్పందన కోఆర్డినేటర్ వడ్లపట్ల శ్యామలాదేవి విద్యా సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామలాదేవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ఆదుకోవాలన్న సదుద్దేశంతో పలు పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించినట్లు పేర్కొన్నారు. 2005 సంవత్సరం నుండి దాదాపుగా 25 మండలాల్లో 250 పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాలైన యూనిఫామ్, స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ యూనిఫామ్ లాంటివి అందజేసినట్లు ఆమె తెలిపారు. దేవళంపేటలోని విద్యార్థులకు 20 వేల రూపాయలు విలువ గల విద్యాసామాగ్రిని అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక ఆర్యోసమస్యలపై టెలిమానస్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన వారోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎస్వీ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి ప్రకాష్ బాబు, అధ్యాపకులు డాక్టర్ సీఎల్ చెన్నారెడ్డి, డిస్టిక్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం స్టాప్ నెంబర్స్ డాక్టర్ పి ఉదయ్ కిరణ్ పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్య సమస్యలు, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థుల కు మానసిక సమస్యలు ఉన్నప్పుడు చరవాణి ద్వారా టెలిమానస్ 14416 కి కాల్ చేసి తమ సమస్యలను వివరించాలన్నారు. పరిష్కారం మార్గాలను కౌన్సిలింగ్ విద్యార్థులకు ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సత్యవేడులో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన 32 మంది ఉపాధ్యాయులు సోమవా రం విధుల్లో చేరారు. కూటమి ప్రభుత్వం గత సార్వత్రిక ఎన్నికల్లో అధికారం లోకి వస్తే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గత ఏడాది అధికారంలో వచ్చిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసి మెగా డీఎస్సీ ఈ ఏడాది నిర్వహించింది. ఇందులో భాగంగా మండలానికి 32 మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రాన్ని చేరుకొని వారి నియామక పత్రాలను ఎంఈఓ రవికి అందించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ 32 మంది ఉపాధ్యాయులలో పదిమంది స్కూల్ అసిస్టెంట్లు, మిగిలిన 22 మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉన్నట్టు పేర్కొన్నారు. సమాజాన్ని సరైన దిశలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిత్తశుద్ధి అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, సమాజ వికాసానికి బాసటగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జవాబుదారీతనంతో సమస్యలను పరిష్కరించాలి.. జిల్లా ఎస్పీ



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆధ్వర్యంలో, సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది, కార్యాలయానికి 175 పిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే దిశానిర్దేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ం ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజల సమస్యలను గౌరవంగా వినాలి, జవాబుదారీతనంతో పరిష్కరించాలి. ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలి అనీ అన్నారు. అలాగే, జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆ ఫిర్యాదులు కూడా మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో భాగంగానే పరిగణించి, సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫిర్యాదులపై అధికారులు స్పందించి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, స్పష్టం చేశారు. సోమవారం వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (శాంతి భద్రతలు) రవిమనోహరచారి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత, సీఐలు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి సీఐ రమణ



**వెంకటగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వి రమణ. దీపావళి పండుగ సందర్భంగా జాగ్రత్తలలో భాగంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా మందుసామాగ్రి అమ్మిన అక్రమంగా నిల్వఉంచిన విక్రయించిన మరియు తయారీ చేసిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు. ఎవరైనా అట్లు సమాచారం తెలిసినయెడల వారు 112 కి డైల్ చేసి విషయం చెప్పగలరు లేదా దగ్గర లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సమాచారం తెలుపవచ్చు వారి వివరాలు గోప్యంగా ఉంటాయి అని అన్నారు. అలాగే దుకాణాల వద్ద సరైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరపాలని అలా కాకుండా అక్రమంగా జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఈనెల 22 వాణిజ్య సముదాయాల రూముల బహిరంగ వేలం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** పెనుమూరు పంచాయతీ పరిధిలోని స్థానిక బస్టాండ్ కూడాలి సమీపంలో ఉన్న వాణిజ్య సముదాయాల 6 రూముల బహిరంగ వేలం పాట నెల 22 వ తేదీన నిర్వహిస్తున్నట్లు పెనుమూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభు కిరణ్ సోమవారం ఒక ప్రకటన లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వేలంపాటలో పాల్గొనే అభ్యర్థులు వాణిజ్య సము దాయాల ఆరు గదుల వేలం పాటకు ముందస్తుగా ఆరు దుకాణాలకు రూ. 30,000 వేల రూపా యలను ఏదైనా జాతీయ బ్యాంకు నుండి డిడి రూపంలో కానీ, చెక్కు రూపంలో కానీ డిపాజిట్ కట్ట వచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో, ఆసక్తి ఉన్నవారు అధికారుల నిబంధనల మేరకు వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలు కోసం అధికారులతో సంప్రదింపు సంప్రదించాలని కోరారు.

## అక్రమాలకు, కల్తీలకు, భూదందాలకు, బ్రాండ్ అంబాసిడర్‌లు వైసిపి నాయకులు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అక్రమాలకు, కల్తీలకు, భూ దందాలకు ,బ్రాండ్ అంబాసిడర్ లు వైసిపి నాయకులని పేర్కొన్నారు. కల్తీ మద్యం జే బ్రాండ్లు మొత్తం వైసిపి ప్రభుత్వం లో జరిగాయని ,ఇప్పుడు కల్తీ మద్యం వాళ్లు కూడా వైసీపీ నుండి టిడిపిలోకి వచ్చిన వాళ్లే తప్ప సీనియర్ తెలుగుదేశం పార్టీకి చెందినవారు లేరని, గతంలో ఒక కోటి 30 లక్షల రూపాయలు పుంగనూరు మండల ఆఫీసులో లెక్కలు గోల్మాల్ జరిగినది వాటి లెక్కలు తేల్చిన తర్వాత ఎంపీపీ కల్తీ మద్యం గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ మధ్యనే గుప్తనిధుల కేసులో వైసీపీ వారిని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని. అక్రమాలకు, కల్తీలకు ,భూదందాలకు, బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ పార్టీ అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





## వర్షపు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు చేపట్టాలి

**శాంతిపురం మేజర్ న్యూస్** మండల కేంద్రంలో శాంతిపురం నుండి కే జి ఎఫ్ కు వెళ్లే మార్గంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర వర్షానికి రోడ్డుపై నీరు నిలుస్తుంది. వర్షాలు కురుస్తున్న తరుణంలో ఇక్కడ నీరు నిలవడం వల్ల వాహన చోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఇక్కడ నీరు నిల్వ ఉండడం వలన రోడ్డు దెబ్బతినే అవకాశం ఉంది. వర్షపు నీరు నిల్వ ఉండకుండా సంబంధిత ఆర్ ఎన్ బి అధికారులు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు మరియు అక్కడి ప్రజలు కోరారు. వర్షాల వలన నీరు నిలవకుండా ఉండేలా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.



## నారావారి కల్తీ మద్యం కార్యక్రమాన్ని నిర్వహించిన వైసీపీ నాయకులు

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలో వైసిపి నాయకు లు పాత బస్టాండ్ నుండి ర్యాలీగా పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు వచ్చి ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మా పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి మా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నారావారి కల్తీ మద్యం కార్యక్రమాన్ని నిర్వహించామని , ఈ కల్తీ మద్యం వల్ల అనేకమంది పేదలు చనిపోతున్నారని, ఈ కల్తీమద్యాన్ని అరికట్టి నాణ్యమైన మద్యం సరఫరా చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ రెడ్డప్ప, ఎం.పీ.పీ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష, కొండవీటి నాగభూషణం, రాజశేఖర్ రెడ్డి, క్యాంటీన్ రాజేష్, హేమంత్, సూరి, బండ కుమార్, కొండ సముద్రం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## నేడే రాష్ట్ర ప్రభుత్వ విప్ పర్యటన



**కార్వేటినగరం ( మేజర్ న్యూస్):** మంగళవారం ఉదయం 10 గంటలకు కార్వేటి నగరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ హాజరవుతారని మండల పార్టీ అధ్యక్షులు చంగ్రాయ్ యాదవ్ ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమా నికి సంబంధించిన అధికారులు తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీ కూటమి అభ్యర్థులు హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## ప్రకృతి పంటలపై రైతులకు అవగాహన పెంచండి



**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల ద్వారానే ఆరోగ్యం ఉంటుందని ఐ సి ఆర్ పి సౌందర్య విజయ తెలిపారు. సోమవారం ఎస్ ఆర్ పురం మండలం అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం పంటలతో వివిధ రకాల కూరగాయలు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ పంటలను, కూరగాయలను పండించడానికి సంసిద్ధం చేయాలని రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆర్టికల్చర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఎన్ అఫ్, ఐ సి ఆర్ పి సౌందర్య, విజయ తదిత రైతులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికరణపై అవగాహన..



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికరణ చేయడం పై అవగాహన కార్యక్రమం తిరుపతి రూరల్ మండలం, ఎర్రవారి పాలెం, రేణిగుంట మండలాల ప్రజాప్రతినిధులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని, శానిటేషన్, పేదరికం, పొల్యూషన్, ఆరోగ్య సంరక్షణ, పంచాయతీ వనరుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు రిసోర్స్ పర్సన్ శ్రీలేఖ, సెక్రటరీ లోకేష్ బాబు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

**- వైఎస్ఆర్ పార్టీ నేత బర్రి హేమభూషణ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు బర్రి హేమభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. యువకులు ఉత్సాహవంతులు పెద్దలంటే అపారమైన గౌరవంతో నడుచుకునే వ్యక్తి భగవద్గీత మహా గ్రంధాన్ని ప్రమాణంగా తీసుకొని ముందుకు వెళ్తున్న మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని యువత అధ్యక్షులుగా నియమించటం చాలా సంతోషంగా ఉందన్నారు. మునికృష్ణారెడ్డిని దుస్సేల్వతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హేమభూషణ రెడ్డి మాట్లాడుతూ మన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బాటలో చేపట్టబోయే ప్రజా ఉద్యమ కార్యక్రమంలో యువత చురుగ్గా పాల్గొనాలని వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలరామయ్య సుధాకర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ఆవిష్కరణ ను తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సోమవారం తన కార్యాలయ ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా స్త్రీనిధి సభ్యులు తమ రుణ వాయిదాలను సులభంగా అర్థం చేసుకొని, యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడం ద్వారా సమయానుసారంగా చెల్లింపులు పూర్తి చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఏ డిఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రభావతి మాట్లాడుతూ "స్త్రీనిధి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలోపేతం కావాలంటే రుణ వాయిదాలను సమయానికి చెల్లించడం అత్యవసరం. పోస్టర్లో చూపిన సూచనలను అనుసరించి ప్రతి సభ్యురాలు యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ పోస్టర్లు ప్రతి గ్రామంలో సచివాలయం జన సంచారం ఎక్కువగా ఉండే చోట అంటించేలా సి సి మండల ఏపిఎం లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజిఎం హేమంత్ కుమార్, ఎల్ డి ఎం రవి కుమార్ స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** గుంటూరుకు చెందిన సింహాద్రి వెంకట శివ ప్రసాద్ అనే భక్తుడు టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం రూ. 10,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

## కుప్పం మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన నాయకులు



**కుప్పం,మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు అందుకున్న కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి, బాలాజీలు సోమవారం ఘనంగా సత్కరించారు. కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ శ్రీనివాసరావు ఎంతగానో కృషి చేస్తున్నారని టీడీపీ నేతలు పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి..డా.లోకేష్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** వర్షా కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నగరపాలక ఆరోగ్యాధికారి డా. లోకేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, తీసుకోవాల్సిన చర్యలపై వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యదర్శులు, మలేరియా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యాధికారి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డయేరియా, ఫీవర్ సర్వే పక్కాగా చేయాలని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సూపర్వైజర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## యోగి మల్లవరం నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారం...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** మద్యన శ్రీ కామాక్ష్యంబా సమేత శ్రీపరాశరేశ్వర స్వామి వారి దేవస్థానము నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవానికి రాష్ట్ర వాణిజ్య విభాగము ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి హాజరు కావడం అయినది. సోమవారం తిరుచానూరు పంచాయితీ యోగిమల్లవరము గ్రామములో గల పురాతనమైన శివాలయము ట్రస్ట్ బోర్డు చైర్మన్, బోర్డు సభ్యులు యొక్క ప్రమాణస్వీకరము జరిగినది. ఈ కార్యక్రమమునకు టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అద్యక్షులు సిఆర్ రాజన్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , జి.సుబ్రమణ్యం, ఓ.కేశవులుశెట్టి, పి.మనోహర్, వెంకటేష్. నాయుడు, టి.లక్ష్మీనారాయణ, మునిరత్నంరెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# సమయస్ఫూర్తితో ప్రాణాలను కాపాడిన పోలీసులు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పోలీసులు సమయస్ఫూర్తి చూసి ఓ నిండు ప్రాణంను కాపాడిన సంఘటన చంద్రగిరి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. చంద్రగిరి మండలంలోని శ్రీనివాసమంగా పురం రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నానని తిరుపతికి చెందిన ఆటోడ్రైవర్ దుర్గానాయక్ కుటుంబ సభ్యులకు,పోలీసులకు ఫోన్ చేసి తెలిపాడు. కుటుంబ సభ్యులు డైల్ 100 ద్వారా సమాచారం అందించగానే వెంటనే చంద్రగిరి పోలీసులు స్పందించారు. ఎస్సై హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం రెడ్డి, కానిస్టేబుల్స్ చిరంజీవి,కిరణ్,శ్రీను సంఘటనా స్థలానికి చేరుకుని రక్షించారు. కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆటో వాలాను కాపాడిన పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు.

## సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు..విఓఎస్



**ఎస్ ఆర్ పురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు వి ఓ ఎస్ లకు మూడు సంవత్సరాల కాలపరిమితిని రద్దు చేయడంతో, విఓ ఎస్ లు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సోమవారం ఎస్ఆర్ పురం మండలంలోని వెలుగు కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బాబు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల పై ఉన్న కృషితోనే, విఓఎస్ ల బాధను గుర్తించి వారికి చేయూత నివ్వడానికి, గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను రద్దు పరచడానికి కృషి చేసిందన్నారు. ఇంకా స్వయం సహాయక సంఘాల ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎమ్ రోజా కోశాధికారి గోపి, వి ఓ ఎస్ లు తులసి, సుజాత, విజయ, సంఘ సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సిపిఆర్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ వారోత్సవాన్ని పురస్కరించుకొని మధురానగర్ లోని సెవెన్ హిల్స్ స్కూల్లో విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎంసీ చైర్మన్, ఐఆర్సిఎస్ తిరుపతి డిస్టిక్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయసుతో సంబంధం లేకుండా ఈ మధ్యకాలంలో హార్ట్ ఎటాక్ మరణాలు పెరిగిపోతున్నాయని, ఎమర్జెన్సీ సమయంలో ప్రాణాలను కాపాడే ఈ ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సడన్ గా ఎవరైనా కుప్పకూలి ఆపస్మిక స్థితిలోకి వెళ్లిన వారికి సిపిఆర్ ద్వారా చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్ విధానం ఉత్తమమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన సందేహాలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ తిరుపతి ట్రెజరర్ సుబ్బారావు, సెక్రటరీ ప్రతీత్, సభ్యులు సెవెన్ హిల్స్ హై స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీమూర్తి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది కుప్పం ఎంఈవో

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని భావి భారత పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని ఎంఈవో కుమారి పేర్కొన్నారు. డీఎస్సీ 2025లో ఎంపికైన కుప్పం మండలానికి సంబంధించిన టీచర్లతో ఎంఈవో సమావేశమయ్యారు. విద్యార్థులకు అర్థమయ్యేలా సులభమైన పద్ధతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో అమలు జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి సోమవారం భక్తులు విరాళాలు అందజేశారు. బెంగళూరుకు చెందిన విజయ్ కుమార్ దంపతులు వారి కుమార్తె బ్రాహ్మణి గౌడ్ పేరు మీద నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష విరాళంగా అందజేశారు. కాగా నెల్లూరుకు చెందిన సాహితి రూ. 55, 555 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వీరికి స్వామి అమ్మ వార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు.






## ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు: సీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ బోటనీ విభాగంలో ఆధ్వర్యంలో సోమవారం 'ఔషధ మొక్కలు – ఉపాధి అవకాశాలు' అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి విచ్చేసి ప్రసంగించారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై విద్యార్థులు పెద్ద ఎత్తున అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరంఔషధ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కాలేజీ ప్రాంగణంలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. హెర్బల్ గార్డెన్‌ను కూడా ఇక్కడ అభివృద్ధి చేయవచ్చని సూచించారు. ప్రాంగణంలో ఇప్పటికే ఉన్న మొక్కలను గుర్తించి వాటికి సంఖ్యలు కేటాయించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలను పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారు. విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి ఏ. సురేఖ, పూర్వ అధిపతి డాక్టర్ ఎం. నాగరాజు, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం. సుధాకర్, డాక్టర్ కె. సుజాత, ఎస్.వి ఆయుర్వేద కళాశాల సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పవన్ కుమార్, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. సాయి వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 10 ఫిర్యాదులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని కడ పిడి వికాస్ మరమ్మత్ పేర్కొన్నారు. ఈ వేదికలో 10 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.వివిధ సమస్యల నిమిత్తం వచ్చిన వారిని ఆయన పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. రెవిన్యూ-4, సర్వే -3, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్-1, ఎండోమెంట్-1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -1 ఫిర్యాదులు వచ్చాయి.అర్జీలను శాఖల వారీగా అధికారులకు పంపారు.ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# సీఎం చంద్రబాబు పాలనలోనే రైతులకు మేలు

### కురుగొండ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ దార అంకయ్య



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనే రైతులకు మేలు జరుగుతుందని కురుగొండ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. సోమవారం రైతులకు అగ్రికల్చరల్ ఆఫీసర్ వరప్రసాద రావు సిఈఓ రవీంద్ర ఆధ్వర్యంలో రైతులకు మొదటి విడతను యూరియా బస్తాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివక్షత లేకుండా రైతులకు వారి యొక్క పాస్ బుక్కు ఆధారంగా ఎకరాకు ఒక బ్యాగ్ యూరియా బస్తాలను డిఏపిలను అగ్రికల్చరల్ ఆఫీసర్ వరప్రసాద రావు సిఈఓ రవీంద్ర ఆధ్వర్యంలో రైతులకు మొదటి విడతను అందజేయడం జరిగిందన్నారు. వైసిపిపాలనలో రైతులను పట్టించుకోలేదని రైతాంగానికి కూటమి పాలనలోనే మేలు జరుగుతుందని చెప్పారు. రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతన్నలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించి ప్రజలను అన్నివిధాలా ఆదుకుంటోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని చెప్పారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా యూరియా పంపిణీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులకు పలు సూచనలు చేశారు. యూరియా ఎరువు నేరుగా రైతు భరోసా కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తుందని వ్యవసాయ సహాయకులు యూరియా పంపిణీ చేసినప్పుడు అర్హులైన రైతులకు అన్యాయం జరుగకుండా వన్-బీ లేదా పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగా యూరియా పంపిణీ చేయాలన్నారు. యూరియా పంపిణీ ఆధార్‌కార్డు ఆధారంగా పంపిణీ జరిగితే అసలైన రైతులకు అన్యాయం జరిగి పక్కతోవ పట్టే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు యూరియా వాడేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం కోటా వినుత చంద్రబాబు డ్రైవర్ రాయుడు వీడియో శ్రీకాళహస్తిలో వైరల్ కావడం జరిగింది. ఈ వీడియోలో వాస్తవాలు లేవని తెలిపారు. రాయుడు బతికి ఉన్నప్పుడు ఈ వీడియో ఎందుకు బయట పెట్టలేదని తెలిపారు. నాపై రాజకీయంగా బురద జల్లితే ఊరికినే ప్రసక్తే లేదని తెలిపారు. రాజకీయంగా నాపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంనీ అన్ని విధాలా అభివృద్ధి పదంలో నడిపిస్తూ ముందుకు పోతున్నానని తెలిపారు. కోటా వినుత చంద్రబాబు కూటమి ప్రభుత్వం గెలుపుకు కృషి చేయలేదని తెలిపారు. నేను, మా అమ్మ, మా భార్య వారి ఇంటి దగ్గరికి వెళ్లి కూటమి ప్రభుత్వానికి సహకరించమని చెప్పిన ఇంట్లోకి కూడా రానివ్వలేదని తెలిపారు. కుటమి ప్రభుత్వం గెలుపు కొరకు కృషి చేయలేదని, వారు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదని తెలిపారు.